ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 11 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 25 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## ఆర్టీసీ జేఏసీ నేతలతో
# మంత్రుల బృందం భేటీ

### శంకర్‌గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షల సాయం, ఉద్యోగం ఇస్తామన్న పొన్నం

లిఖితపూర్వక హామీకి జేఏసీ నేతల డిమాండ్

సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, లక్ష్మణ్

శంకర్ గౌడ్ మృతిపట్ల మంత్రులు, జేఏసీ నేతల సంతాపం

29 అంశాలకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపిన మంత్రులు

మూడు అంశాలపై అధ్యయనం చేయాలన్న మంత్రులు



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు. కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన మూడు అంశాలపై అధ్యయనం కోసం ..మిగతా 2లో



## టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ

### బెంగాల్‌లో జగిల్ రాజ్ ఖేల్ ఖతం
### భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక
### ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**కోల్‌కతా, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి ..మిగతా 2లో

## రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది

### ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు ..మిగతా 2లో

## శంకర్ గౌడ్ అంతిమయాత్రలో ఉద్రిక్తత

### తీవ్ర ఉద్రిక్తతల మధ్య శంకర్‌గౌడ్ అంత్యక్రియలు
### తొలుత మృతదేహం నర్సంపేట డిపోకు తలించేందుకు కార్మికులు, మృతుని కుటుంబ సభ్యులు యత్నం
### శంకర్‌గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో బలవన్మరణానికి పాల్పడిన డ్రైవర్ శంకర్ గౌడ్ అంత్యక్రియలు తీవ్ర ఉద్రిక్తతల మధ్య జరుగుతున్నాయి. తొలుత మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తరలించేందుకు కార్మికులు, ఆయన కుటుంబ సభ్యులు యత్నించడం ఉద్రిక్తతలకు దారితీసింది. పోలీసులు, కార్మికులు, పార్టీల కర్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుంది. వీరికి విపక్షాలు, ..మిగతా 2లో

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు
# హైకోర్టులో భారీ ఊరట

### 2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు

ట్యాంక్‌బండ్‌పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్తత

కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు



2లో..



## ఆర్టీసీ కార్మికులకు
# అఖిలపక్షం మద్దతు

### పోరాటం చేయాలే తప్ప ప్రాణాలు తీసుకోవద్దు
### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హితవు

**కొత్తగూడెం, ఏప్రిల్ (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆర్టీసీ సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉందని అన్నారు. ఆర్టీసీ జాబ్ ఆధ్వర్యంలో మూడోరోజు ఉధృతంగా కొనసాగుతున్న సమ్మెలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని మాట్లాడారు. కార్మికులు పట్టుదలతో తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడాలే కానీ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. అనంతరం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కార్మికుల ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతునిస్తుందని, తానే ముందుండి సమ్మెకు నాయకత్వం వహిస్తానని ..మిగతా 2లో



## బీజేపీలో చేరతానంటూ వస్తున్న
# వార్తల్లో వాస్తవం లేదు

### వందేమాతరం సామూహిక గీతాలపన
### మోడీని ఆహ్వానించేందుకు బిజెపి ఆఫీస్‌కు వెళ్లా
### మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి

2లో..

# రాఘవ్ చద్దా ఎఫెక్ట్

### రాజ్యసభలో ఆప్ డీలా... పెరగనున్న బీజేపీ బలం
### ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ ఇచ్చిన ఎంపీ రాఘవ్ చద్దా
### పార్టీకి చెందిన 10 మంది రాజ్యసభ ఎంపీల్లో 7 మందితో బీజేపీలో విలీనం
### హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్ కూడా బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటన
### ఆప్‌లో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని చద్దా ఆరోపణ
### తన స్థానంలో నియమించిన కొత్త డిప్యూటీ లీడర్‌ను కూడా తన వెంట తీసుకెళ్లిన చద్దా

2లో..

# బీజేపీలో చేరతానంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు

## వందేమాతరం సామూహిక గీతాలపన

## మోడీని ఆహ్వానించేందుకు బిజెపి ఆఫీస్‌కు వెళ్లా

## మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

గత కొంతకాలంగా మాజీ మంత్రి మల్లారెడ్డి బీజేపీలో చేరతారంటూ వస్తున్న వార్తలకు కోడలు ప్రీతి రెడ్డి చెక్ పెట్టారు. శుక్రవారం ఉదయం ప్రీతి రెడ్డి బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం ప్రీతి మాట్లాడుతూ.. తాను కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో టచ్‌లో ఉన్నది వాస్తవమే అని అన్నారు. అయితే బీజేపీలో చేరతానంటూ



వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. సామూహిక వందేమాతర గీతాలాపన కోసం మోదీని కలిసి ఆహ్వానించినట్లు చెప్పారు. మోదీ వస్తే పెద్ద ఈవెంట్ అవుతుందన్నారు. అందులో భాగంగానే శుక్రవారం బీజేపీ కార్యాలయంలో చంద్ర శేఖర్ తివారీని కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. 'మా మామ మల్లారెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉంటారు' అంటూ ప్రీతి రెడ్డి తేల్చిచెప్పారు. ఇటీవల కుటుంబసభ్యులతో సహా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మల్లారెడ్డి బీజేపీలో చేరబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా బీజేపీ కార్యాలయానికి ప్రీతి రెడ్డి రావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ప్రధానిని ఎందుకు కలిశారో చెప్పి.. ఈ ప్రచారానికి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టేశారు.



# ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ

మొదటి పేజీ తరువాయి...

కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

**శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఉద్యోగం**

ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. స్థానిక ఆర్డీవో ఉమారాణి ఆయన మృతదేహానికి ఈరోజు నివాళులర్పించారు. అనంతరం ఈ ప్రకటన చేశారు. పరిహారంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యక్తిగతంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

# టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ

మొదటి పేజీ తరువాయి...

రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహాటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

# రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది

మొదటి పేజీ తరువాయి...

అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పుటెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణమని అన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తిమేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నామని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని కేటీఆర్ అన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.

# ఆర్టీసీ కార్మికులకు అఖిలపక్షం మద్దతు

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. కార్మికులు ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా సమ్మె నిర్వహించాలని ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. అనంతరం కొత్తగూడెం మేయర్ మూడు గణెలిష్, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్, జై భీమ్ రావు పార్టీ రాష్ట్ర నాయకుడు యెర్ర కామేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజాపన్న నాయకులు మధు, సంజీవ్, సురేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, భారతీయ జనతా పార్టీ నాయకుల తో పాటు పలు పార్టీలకు కార్మిక సంఘాలకు చెందినవారు మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఆర్టీసీ జేఏసీ నాయకులు బి.ఎన్.రావు, నజీర్, భాస్కర్, సరస్వతి, రేణుక, రహంతుల్లా, సైదులు, శేషు, రాటి పాల్గొన్నారు. కాగా మృతిచెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కు నివాళులర్పిస్తూ ఆయన చిత్రపటాన్ని ప్రదర్శించారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2011లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌కు సంబంధించి నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. నాడు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో వీరికి ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం వారిపై నమోదైన కేసులను కొట్టివేసింది.

# రాఘవ్ చద్దా ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

ఆమ్ ఆద్మీ పార్టీకి (ఆప్) రాజ్యసభలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ సీనియర్ నేత, ఎంపీ రాఘవ్ చద్దాతో పాటు మొత్తం ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. రాఘవ్ చద్దాతో కలిసి ప్రముఖ క్రికెటర్ హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్, అశోక్ మిట్టల్ వంటి ముఖ్య నేతలు కూడా పార్టీ మారడం ఢిల్లీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడిన రాఘవ్ చద్దా, ఆప్‌లోని పది మంది రాజ్యసభ సభ్యుల్లో ఏడుగురు సభ్యులం బీజేపీలో విలీనం కావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన రాఘవ్ చద్దా, తమ వర్గం బీజేపీలో విలీనం అవుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. "రాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగా, రాజ్యసభలోని ఆప్ సభ్యుల్లో మూడింట రెండొంతుల మందిమి బీజేపీలో విలీనం కావాలని నిర్ణయించుకున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఈ పరిణామంతో రాజ్యసభలో బీజేపీ బలం మరింత పెరగనుంది. ప్రస్తుతం బీజేపీ 106 మంది సభ్యులతో పెద్దల సభలో అతిపెద్ద పార్టీగా కొనసాగుతోంది. తాజాగా ఆప్ నుంచి ఏడుగురు ఎంపీల చేరికతో బీజేపీ బలం 113కి పెరగనుంది. అంతేకాదు, మిత్రపక్షాలతో కలిపి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బలం 125కి చేరుతుంది. కొన్ని రోజుల క్రితమే రాఘవ్ చద్దాను రాజ్యసభలో పార్టీ డిప్యూటీ లీడర్ పదవి నుంచి ఆప్ అధిష్ఠానం తొలగించింది. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. అయితే, ఇప్పుడు చద్దాతో పాటు ఆ కొత్త డిప్యూటీ లీడర్ అశోక్ మిట్టల్ కూడా బీజేపీలో చేరనుండడం గమనార్హం. పార్టీతో విభేదాల నేపథ్యంలో ఇటీవల చద్దా తన పార్లమెంటరీ పనితీరును వివరిస్తూ ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ తాజా పరిణామంతో ఆప్‌లో అంతర్గత సంక్షోభం తీవ్రస్థాయికి చేరినట్లు స్పష్టమవుతోంది.



# శంకర్ గౌడ్ అంతిమయాత్రలో ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి...

ప్రజాసంఘాలు మద్దతు తెలపగా కేంద్రమంత్రి బండి సంజయ్ పోలీసుల తీరుకు నిరసనగా ఆందోళన చేపట్టారు. చివరకు కుటుంబసభ్యులు, ఆర్టీసీ జేఏసీ నేతలతో పోలీసుల మంతనాలు కొలిక్కి రావడంతో అంత్యక్రియలు పూర్తిచేశారు.

వరంగల్ జిల్లా నర్సంపేట బస్టాండ్‌లో ఆత్మహత్యకు యత్నించి ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి నర్సంపేట మండలం ముత్తోజిపేటలోని ఆయన కుమార్తె ఇంటికి తరలించారు. అక్కడకు చేరుకున్న ఆర్టీసీ కార్మికులు, విపక్ష నేతలు, శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తరలించి, నివాళులర్పించేందుకు అనుమతించాలని పోలీసులను కోరారు. దీనికి వారు నిరాకరించగా నర్సంపేట-మల్లంపల్లి రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. డిపో వద్దకు తీసుకెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని కార్మికులు ప్రశ్నించారు. ఈ దశలో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించి, ఆందోళనకు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలు, కార్మికులు వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మధ్యాహ్నం ముత్తోజిపేటకు చేరుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించారు. నర్సంపేట డిపోకు తీసుకెళితేనే శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరుతుందని కార్మికులు, కుటుంబ సభ్యులు చెబుతుంటే పోలీసుల అభ్యంతరం ఏంటని బండి సంజయ్ ప్రశ్నించారు. భౌతిక కాయాన్ని తరలించేదాకా కదిలేది లేదని భీష్మించారు. ఈ క్రమంలో సంజయ్‌కు ప్రభుత్వ ఆదేశాలను పోలీస్ కమిషనర్ వివరించారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలని సంజయ్ కోరారు. ఈ క్రమంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని తరలించేందుకు కార్మికులు అంబులెన్స్ రప్పించి సిద్ధంగా ఉంచుకున్నారు. తీవ్ర ఉద్రిక్త అనంతరం శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, జేఏసీ నేతలతో పోలీసులు జరిపిన మంతనాలు కొలిక్కి వచ్చాయి. అంత్యక్రియలు చేసేందుకు కుటుంబసభ్యులు అంగీకరించారు. అనంతరం అంతిమయాత్రగా తీసుకెళ్లి చివరి కార్యక్రమాలు పూర్తిచేశారు.

సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి : నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు.

క్షణికావేశంలో నిర్ణయాలు వద్దు : శంకర్ గౌడ్ మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్చలు జరుపుతుందని గుర్తుచేశారు.

# మూసాపేట్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ జనతా నగర్ లో రూ.6.8 లక్షలతో నిర్మించతలపెట్టిన వాటర్ వర్క్స్ పనులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. వేసవిలో నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఈ పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' ద్వారా ప్రతి గడపకూ స్వచ్ఛమైన తాగునీటిని అందించామన్నారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మూసాపేట్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారావు ఎంతో చొరవ చూపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, తుకారాం, మల్లేష్, ఆశీర్వాదం, సత్యనారాయణ, రాము, నరేష్, అరుణ్, వినోద్, కృష్ణ, శ్రీశైలం, మంగమ్మ, శ్యామల, హరిత, సంధ్య, శిరీష, శాంత జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన మంజీరా పైప్‌లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ రోడ్ నెంబర్ 5 లో పాత బీడు పైపుల స్థానే పొల్యూషన్ సమస్యలు వస్తున్నందున 10 లక్షల నిధులతో మంజీరా నీటి పైప్లైన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శోభన కాలనీవాసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కొండాపురం వాసి మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 ( ప్రభాత ఉదయం)**



ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. కొండాపురం గ్రామానికి చెందిన సింహాద్రి (52) అనే వ్యక్తి రాత్రి జాంపల్లి గ్రామ శివారులోని తాయమ్మ మిట్ట వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నారు.ఆ సమయంలో వేగంగా వచ్చిన ఒక గుర్తు తెలియని వాహనం ఆయనను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సింహాద్రికి తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు. కాగ సింహాద్రి రాత్రి కుటుంబసభ్యులతో కొట్లాడి ఇంటి నుంచి బయటకు వెళ్లాడని, కొండాపురం నుంచి గద్వాలకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆర్టీసీ సమ్మెకు శుక్రవారం సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ముందు శంకర్ గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎస్ వెంకటేష్ ఎర్రోళ్ల యాదయ్య, శీలం తిరుపతి రెడ్డి తదితరులు



శంకర్ గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వము తమ మేనిఫెస్టో లో చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని గత బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం శంకర్ గౌడ్ చిత్ర పటానికి రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ముందు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం వెంటనే ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు . కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ సమ్మెకు సంఘీభావం తెలిపే కార్యక్రమంలో భాగంగా నా తోటి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ మనుగడ కోసం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని జీవో ఇచ్చిందని గుర్తు చేశారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విలీనం చేస్తామని మిగిలిన కోరికలు అన్నిటినీ తీరుస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా కూడా కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చడం లేదని నిరంకుశ పాలన చేస్తుందని దుయ్యబట్టారు.ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఒక అమాయక ప్రాణం బలైందన్నారు . నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, 80 శాతం కాలిన గాయాలతో ఎంజీఎంలో చికిత్స పొందుతూ, తరువాత హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా, చివరకు ప్రాణాలు కోల్పోయాడన్నారు.

**ఇది ఆత్మహత్య కాదు --- ఇది ప్రభుత్వ హత్య : నాయకులు**

ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మోసం చేసిన ప్రభుత్వం,..40 రోజుల ముందే నోటీసు ఇచ్చినా స్పందించని నిర్లక్ష్యపు ప్రభుత్వం కార్మికుల కష్టాలను పట్టించుకోని క్రూర బి వైఖరి రేవంత్ రెడ్డిది,..ఈ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కార్తీక్ రెడ్డి, పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, శీలం తిరుపతి రెడ్డి లు అన్నారు.

ప్రజల కోసం పని చేసే ఆర్టీసీ కార్మికులను ఇంతలా నిర్లక్ష్యం చేయడం దారుణం అన్నారు . వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి ప్రానాలతో ఆడుకుంటోందని శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలి వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ , రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి , డి రమేష్ ముదిరాజ్ , మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ , సులేమాన్ డివిజన్ అధ్యక్షులు జహీర్ ఖాన్ , శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు ముక్రం ఖాన్ , పి.జయప్రకాష్ , ప్రేమ్ గౌడ్ , మైసిరెడ్డి , అక్కేమ్ రఘు యాదవ్ , సరికొండ దుర్గేష్ , శీలం తిరుపతి రెడ్డి, మజ్జిగ నరేష్ యాదవ్ , యాదయ్య , సింహాద్రి , ఎస్. అశోక్ కుమార్ , శ్రీను ముకేశ్ విద్యార్థి విభాగ నాయకులు మధు , గౌతం , నవీన్ , మరియు నాయకులు,కార్యకర్తలు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు ఉన్నారు..



రూ 1.84 కోట్ల తో మంచినీటి పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## మహిళా దేవరపల్లి డివిజన్‌లో రూ.1.84 కోట్లతో మంచినీటి పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు . శుక్రవారం అత్తాపూర్ సర్కిల్, కాటేదాన్ సెక్షన్ పరిధిలోని దుర్గా వెంచర్ ప్రాంతంలో కొత్త మంచినీటి పైప్‌లైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఆధ్వర్యంలో రూ 184.00 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టారు. అయ్యప్ప టెంపుల్ సమీపంలోని వివిధ గృహ సముదాయాలకు ప్రయోజనం చేకూర్చేలా 200ఎం ఎం, 150ఎం ఎం మరియు 100వీవీ దయా కలిగిన వాటర్ సప్లై లైన్లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి శుద్ధి చేసిన మంచినీటిని అందించడమే మా లక్ష్యం అన్నారు. ఈ పైప్‌లైన్ పనులు పూర్తయితే కాటేదాన్ , మైలార్‌దేవ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నీటి ఎద్దడి శాశ్వతంగా తొలగిపోతుందన్నారు . పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి ప్రేమదాస్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో మెరిసిన గద్వాల మహిళా పోలీసులు

**వ్యాసరచన పోటీల్లో విజయఢంకా**

**డిజిపి, ఎస్ పి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ ఐ బి. తారక,**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం)**

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూనే, మేధోపరమైన సృజనాత్మకతలోనూ తమ ప్రతిభను జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు శాఖ మరోసారి చాటుకుంది. పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 సందర్భంగా 2025 లో రాష్ట్రవ్యాప్తంగా పోలీసు సిబ్బంది మధ్య నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా పోలీసు సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి తృతీయ బహుమతులను కైవసం చేసుకుని జిల్లా కీర్తి ప్రతిష్ఠలను నలుదిశలా చాటారు.

జిల్లాలోని భరోసా సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న డబ్ల్యూఎస్ఐ బి. తారక, "క్రింది స్థాయిలో పోలీస్ వ్యవస్థ బలోపేతం" అనే అంశంపై లోతైన విశ్లేషణతో వ్యాసాన్ని సమర్పించి ఎస్సై , ఆపై ర్యాంక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని సాధించగా, మహిళా కానిస్టేబుల్ ఎ. శ్రీలత "పని ప్రదేశాల్లో లింగ వివక్షత" అనే సామాజిక అంశంపై ప్రభావవంతమైన అభిప్రాయాలను వ్యక్తం చేసి పీసీ నుండి ఏఎ ఎస్సై విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని అందుకున్నారు. ఈ విజేతలకు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో 22 న డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, స్వయంగా ప్రశంసా పత్రాలు , పదివేల రూపాయల నగదు పురస్కారాలను చెక్ రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీటి. శ్రీనివాసరావు విజేతలను అభినందిస్తూ, సామాజిక అంశాలపై పట్టు సాధించి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరో మెట్టు పైకి తీసుకెళ్లడం గర్వకారణమని కొనియాడారు. జిల్లా పోలీసు అధికారులు,తోటి సిబ్బంది ఈ అపురూప విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం



ఎస్ పి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకుంటున్న ఎస్ ఐ



## సమస్యలు పరిష్కరించే వరకు
# ఆర్టీసి సమ్మె ఆగదు

**మూడో రోజుకు చేరుకున్న ఆర్టీసి సమ్మె**

**పాక్షికంగా నడుస్తున్న ఆర్టీసి బస్సులు**

**ఆర్టీసి డిపో వద్ద పోలీస్ బందోబస్తు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం)**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని.. 32 డిమాండ్ల సాధనకు ఆర్టీసీ ఐకాస చేపట్టిన సమ్మె శుక్రవా రం మూడో రోజుకు చేరింది.. ఈ సమ్మె ప్రభావంతో ప్రయాణికులు, ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే బస్టాండ్ల వద్ద ప్రయాణికులు బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చినప్పటికీ, గద్వాల ఆర్టీసి డిపో నుంచి అన్ని ప్రాంతాలకు బస్సులు పాక్షికంగా నడుస్తున్నాయి. ఆర్టీసీ బస్సులు యథావిధిగా సేవలు అందిస్తుండటంతో ప్రయాణికులకు కొంత ఉపశమనం లభించింది. ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలతో పోలీసుల సహకారంతో అధికారులు గద్వాల డిపోల నుంచి 60 ఆర్టీసి బస్సు సర్వీసులను తిప్పారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ తమకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని టీజీఎస్ ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు సమ్మె నేపథ్యంలో గద్వాల ఆర్టీసీ డిపో వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆర్టీసి కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసి నాయకులు మాట్లాడుతూ...ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలోకి విలీనం చేసి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. 2021, 2025 పీఆర్సీ అమలు చేయాలన్నారు. 2017 పీఆర్సీ బకాయిలు విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని కోరారు. యూనియన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పగించాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆర్టీసి సమ్మె ఆగదన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుర్వ హన్మంతు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం)**

గ్రామాల్లో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గద్వాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుర్వ హన్మంతు అన్నారు. శుక్రవారం కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమం కోసం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, ప్రభుత్వం సూచించిన తేమ శాతంతో కేంద్రానికి తీసుకురావాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం యంత్రాలు, గన్ని బ్యాగులు మరియు ఇతర కనీస వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ మల్లేష్ గౌడ్, కేటీదొడ్డి సర్పంచ్ నారాయణ, ఏపీఎం చంద్రశేఖర్, ఏఈఓ మమత, సీసీ మద్దిలేటి, మండల అధ్యక్షులు ఉరుకుంద, స్థానిక, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘము అధ్యక్షులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనా... ప్రజలను పీడించే పాలనా?

**సదాల రాజశేఖర్ రెడ్డి**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం) ;**

రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది ప్రజా పాలన కాదని ప్రజలను పీడించే పాలన అని బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సదాల రాజశేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో విమర్శించారు. తను ఎదగడానికి ఎంతో ఉపయోగపడ్డ ఆర్టీసీని ఈరోజు పట్టించుకోకుండా, ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కారణమయ్యాడన్నారు . ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గారంటీలలో కేవలం మహాలక్ష్మి పథకం ఒక్కటే అమలవుతున్నదన్నారు . ఆ ఒక్క పథకాన్ని నడుపుతుంది ఆర్టీసీ నే అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆర్టీసీని కాపాడుతానని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే హామీలను తుంగలో తొక్కి గత ప్రభుత్వం కంటే ఒక మెట్టు ఎక్కి ఇబ్బంది పెడుతున్నారన్నారు. ధర్నా చేసుకోవడానికి టెంట్ హౌస్ వాళ్ళని కూడా టెంట్ ఇవ్వ వద్దని బెదిరిస్తున్నారన్నారు . గత ప్రభుత్వం ఈ విధంగానే చేసి ప్రతిపక్షంలో కూర్చుందన్నారు . రానున్న కాలంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగు రీతిలో బుద్ధి చెప్పి బీజేపీ కి పట్టం కడతారన్నారు.



సదాల రాజశేఖర్ రెడ్డి

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఆర్య వైశ్య సంఘం నాయకులు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, తదితరులు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ని రాష్ట్ర పండగ గా గుర్తుంచి జీ ఓ ఇచ్చిన సందర్భం గా శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానం చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఛేర్మెన్ సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమం లో. మైలార్ దేవ్ పల్లి డివిజన్ నాయకులు ధనంజయ్ , ఆర్యవైశ్య సంఘము పెద్దలు రంగా ప్రభాకర్ గుప్తా, అర్థం లక్ష్మయ్య గుప్తా, వి .సురేష్ గుప్తా, అర్థం శ్రీనివాసులు గుప్తా, సరాబు అనంతం గుప్తా, సిరంగి బుచ్చయ్య గుప్తా , భద్రయ్య గుప్తా, గుడిపల్లి శేఖర్ గుప్తా, కొండా కృష్ణయ్య గుప్తా , సోమ అశోక్ గుప్తా , పూరె శ్రీనివాస్ గుప్తా, పి శేఖర్ గుప్తా , ఓరగంటి మల్లేష్ గుప్తా, వై విజయకుమార్ గుప్తా, కే పుల్లయ్య గుప్తా , సంపత్ గుప్తా , సోమ సందీప్ గుప్తా, వి .సత్యనారాణ గుప్తా, బాలరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలి

**కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దు.. ఆత్మస్థైర్యంతో హక్కుల కోసం పోరాడాలి.**

**ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే కుట్రలను మానుకోవాలి..**

**ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి.. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల ఆధిపత్యాన్ని తగ్గించి ఆర్టీసీని తెలంగాణ పౌర సమాజమే కాపాడుకోవాలి.**

**ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం):**



ఆర్టిసి కార్మికుల ధర్నా లో మాట్లాడుతున్న రాగళ్ల ఉపేందర్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం, యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా సమ్మె కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా బస్ డిపో దగ్గర బైఠాయించి నిర్వహించిన ధర్నాలో పాల్గొని ఆర్టీసీ కార్మికులకు ఎంఆర్పిఎస్ సంఘీభావం తెలియజేసిన అనంతరం ధర్నాను ఉద్దేశించి మాట్లాడిన ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ. ఈ సందర్భంగా రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ ఆర్టీసీనీ ప్రైవేట్ పరం చేయడానికి ఎలక్ట్రిసిటీ బస్సులను తీసుకువచ్చి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలైన జెబీఎం, ఒలెక్ట్రా కంపెనీలతో కుమ్మక్కై ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేయ చూస్తుందని, మూడేళ్లయిన కార్మికులకు ఇచ్చిన హామీలకు కట్టుబడకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుండా, 21 వేతన సవరణ చట్టాన్ని పే స్కేల్ అమలు చేయకుండా, పెండింగ్ బకాయిలను విడుదల చేయకుండా, వారి కార్మిక సంఘాల ఎన్నికలను నిర్వహించకుండా, వారి హక్కుల విషయంలో ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా మోసం చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోకుండా చర్చల పేరుతో కాలయాపన చేస్తోందని, కమిటీల పేరుతో సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీని కాపాడుకోవడం కార్మికుల బాధ్యతనే కాదు తెలంగాణ పౌర సమాజం బాధ్యత అని గుర్తు చేశారు, ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలంటే, హక్కులు నెరవేరాలంటే పోరాటమే మార్గమని, అందరిని కలుపుకొని ప్రభుత్వాన్ని కదిలించేలా శక్తివంతమైన పోరాటాన్ని నిర్మించాలని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దని, ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా హక్కుల కోసం పోరాడాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో కూడా 30 మందికి పైగా కార్మికులు తమ ప్రాణాలను కోల్పోయారని, వీరి మీదనే ఆధారపడ్డ వారి కుటుంబాల కన్నీటి వ్యధ ఎవరు తీర్చలేనిది గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటంలో న్యాయం ఉన్నదని, దాని వెనుకనే విజయం ఉందని అందుకోసం రేపటి విజయ ఫలాలు పొందడానికైనా కార్మికులు బ్రతికుండి కొట్లాడాలని కోరారు. నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యనే అని అన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి కార్మికుల సమ్మెపై స్పందించి వారి హక్కులను నెరవేర్చాలని, ఆర్టీసీ ఎన్నికలను పునరుద్ధరిస్తూ వారి 32 రకాల డిమాండ్లను పరిష్కరించి అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో కార్మికులకు అండగా ఎమ్మార్పీఎస్ ఉన్నదని, నేడు కూడా మీ సమస్యలు నెరవేరే దాకా తోడుగా ఉంటామని, పోరాటంలో భాగమైతామని తెలిపారు. ఈకార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , అఖిలపక్ష రాజకీయ పార్టీల, సంఘాల నేతలతో పాటు ఎంఎస్పి అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నేతలు పైసా రాజశేఖర్ మాదిగ, బోట్ల మహేష్ మాదిగ, బిర్రు నగేష్, దండు ఉమేష్ మాదిగ, కంతి రాము మాదిగ, బక్క మారయ్య మాదిగ, గువ్వల రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ఐకేపీ సెంటర్ ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలి

**ఎండల నేపథ్యంలో జాగ్రత్త లు తీసుకోవాలి**

**కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం):**

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జనగామ మండలం ఓబుళ కేశవ పురం గ్రామం లో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికం గా సందర్శించి కొనుగోలు పద్ధతిని పరిశీలించారు. ఇప్పటి వరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోలు అయిన ధాన్యం ఎంత, మిల్లు లకు రవాణా చేసినది ఎంత అని మొదలుగు వివరాలను కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం రాగానే టోకెన్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోలు జరగాలని, సరిపడ గన్ని బ్యాగులని అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, వెంట వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని... అలాగే వేసవి ఎండల దృష్ట్యా ప్రతీ కేంద్రం లో రైతుల సౌకర్యర్థం మౌలిక వసతులు ఉండాలని కలెక్టర్ తెలిపారు.



# పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారు

**పాపిరెడ్డి నగర్ బస్తివెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ కట్టుబడి ఉన్నారని బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ లో గల పాపిరెడ్డి నగర్ బస్తి లోని రోడ్ నెం.01,02 లలో భూగర్భ డ్రైనేజీ పనులకు శుక్రవారం చంద్రారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్ .భగవంత రెడ్డి, పేర్ని ధర్మారావు, మహేష్ గౌడ్, ప్రభాకర్, ఆర్. తిరుపతిరెడ్డి, జిబి కన్నారావు, తాటికిరణ్, పి.శంకర్ రెడ్డి, వనం ఆంజనేయులు, కే.యాదగిరి, ఎం కనక రెడ్డి, డి తిరుపతిరెడ్డి, సి.హెచ్ సత్యనారాయణ రెడ్డి, హెచ్. రాజు రెడ్డి, గోపాల్, శరత్ రెడ్డి, అరుణ, లక్ష్మి, సులోచన, పద్మ ,శోభ, జాలి తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తా**

**పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

పాపిరెడ్డి నగర్ లో భూగర్భ డ్రైనేజీ పనులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నంబర్ 01, 02 బి బ్లాక్ లో రూ. 21 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, పాపి రెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అరికపూడి గాంధీ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, డాకురి అక్కిరెడ్డి, శ్రీ కాంత్ బూలక్ష్మి, ఎడ్ల సంపత్ రెడ్డి, మహేష్, శరత్ రెడ్డి, జీవన్, స్వామి, భిష్మ రామ్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, శోభా రెడ్డి, టి వి పద్మ, సులోచన, పద్మ, వెంకట లక్ష్మి, మనోజ్, రమేశ్, మల్లికార్జున్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



రవికుమార్ యాదవ్

# కార్మికుల బలిదానమే ప్రజాపాలనా? రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీజేపీ ధ్వజం

**శేరిలింగంపల్లి :ఏప్రిల్ 24,(ప్రభాత ఉదయం)**

కార్మికులను బలితీసుకోవడమే రేవంత్ రెడ్డి మార్క్ 'ప్రజాపాలన' అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మారబోయిన రవికుమార్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా నర్సంపేటలో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం చేసుకోవడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మియాపూర్ ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన మౌన ప్రదర్శన కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ పాల్గొని శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై విరుచుకుపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి కార్మికులను వంచించిందని ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తోందని మండిపడ్డారు. ఎన్నికల ముందు సరూర్ నగర్ సభలో ఆర్టీసీ విలీనంపై రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మేనిఫెస్టోలో పెట్టి అధికారం లోకి వచ్చాక కార్మికుల సమస్యలను గాలికొదిలేయడం దారుణమని ధ్వజమెత్తారు. ఫ్రీ బస్ పథకం కార్మికుల కష్టం కాంగ్రెస్‌ను గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన 'మహాలక్ష్మి' (ఉచిత బస్సు) పథకాన్ని విజయవంతం చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గతంలో 55 రోజుల సమ్మె సమయంలోనూ బీజేపీ అండగా నిలిచిందని ఇప్పుడు కూడా కార్మికుల పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. శంకర్ గౌడ్ మరణం కలచివేసిందని రవి ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులెవరూ క్షణికావేశంలో ఆత్మబలిదానాలకు పాల్పడవద్దు. శాంతియుతంగా పోరాటం చేద్దాం అన్నారు. బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీని విలీనం చేసి సమస్యలను పరిష్కరించాలి. మారబోయిన రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల లక్ష్మణ్, గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, శివ భాష, జితేందర్, శ్రీధర్ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ చారి, సీతారామరాజు, భరత్ కుమార్, రాము, మన్యం యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వానిదే బాధ్యత

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం)**



హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప, ఇలాంటి ఆత్మబలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని వారు హృదయపూర్వకంగా మనవి చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు సైతం అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు సీఎం రేవంత్ రెడ్డి? ఇలా ఎంతమందిని బలి తీసుకుంటావు అని బీఆర్ఎస్ బీజేపీ, సీపీఐ, ప్రజసంఘాల నాయకులు మండిపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల శుక్రవారం ప్రతిపక్షాల నాయకులు గద్వాల ఆర్టీసీ డిపో ముందు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ ఆందోళన చెందవద్దని, క్షణికావేశంలో బలవన్మరణాల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని విన్నపించారు. మృతి చెందిన శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, శంకర్ గౌడ్ కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గద్వాల ఆర్టీసీ బస్టాండ్ ముందు రోడ్డు పై బైఠాయించి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చిందని వారు ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడంవల్లనే ఈ దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు సైతం అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు సీఎం రేవంత్ రెడ్డి? ఇలా ఎంతమందిని బలి తీసుకుంటావు అని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు రెండున్నరేండ్లు అవుతున్నది.. అప్పటి నుంచి తమ సమస్యలు పరిషరించాలని ఆర్టీసీ కార్మికులు వేడుకుంటున్నా.. ఇప్పటికీ అతిగతి లేదన్నారు. దీంతోనే కార్మికులు సమ్మెకు దిగాల్సివచ్చింది' అని అన్నారు..మంత్రి పొన్నం ప్రభాకర్ అధికార దాహంతో కార్మికుల సమస్యలను పక్కన పెట్టి ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. కార్మికుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడటం ఆపాలని సూచించారు. ఆర్టీసీ కార్మిక సోదరులారా, మీరు చేస్తున్న పోరాటానికి మేమంతా అండగా ఉన్నాం. అధైర్యానికి లోనుకాకండని భరోసానిచ్చారు. కలిసికట్టుగా, న్యాయబద్ధంగా పోరాడి మన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని మరోసారి మనవి చేశారు. ఇప్పటికైనా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించి, మరిన్ని ప్రాణాలు పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసుహన్మంతు నాయుడు, నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, వెంకటేశ్వర రెడ్డి,అల్లపాడు ప్రతాప్,పటేల్ జనార్దన్ రెడ్డి,కోటేష్,మోనేష్,కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్,గువ్వల గోపాల్,చిత్తరి కిరణ్,మోహన్ యాదవ్,కమ్మరి రాము,గంజిపేట రాజు,కురవ పల్లయ్య,జాంపల్లి భరత్ సింహారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, కౌన్సిలర్లు, నాయకులు, సీపీఐ నాయకులు అంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# "ప్రార్థించే పెదవుల కన్నా.. సేవ చేసే చేతులు మిన్న"

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**

దైవచింతనలో మునిగి తీరడమే కాకుండా సమాజానికి సేవ చేసే చేతులు మిన్న అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, షంషిగూడా డివిజన్ లోని తులసివనం దగ్గర శ్రీ సత్య సాయి సేవ సంస్థలు భాగ్యనగర్ సమితి వారు ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ఆరాధనా మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సత్య సాయి సేవ సమితి బృందం, ఎర్రబెల్లి సతీష్ రావు టీం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# హార్టికల్చర్ హబ్‌గా తెలంగాణ

## ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)**




తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అనుకూలత, అపారమైన వనరుల నేపథ్యంలో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం హార్టికల్చర్ హబ్ గా ఎదిగేందుకు అవకాశాలు పుష్కలమని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర పరిశోధన, విస్తరణ మండలి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ భారత రాష్ట్రాల్లో ఉద్యాన పంటల సాగు, విస్తీర్ణం పెంపుకు అనుకూల వాతావరణం ఉందని తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో హార్టికల్చర్ హబ్ గా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పంట వైవిధ్యం పెంపొదింపులో భాగంగా వరి, పత్తికి భవిష్యత్తులో సరైన ప్రత్యామ్నాయం, రైతులకు ఆదాయ మార్గాల పెంపు కేవలం ఉద్యాన రంగంతోనే సాధ్యమని అన్నారు. టెక్నాలజీ, ఆధునికత, రైతుల మేళవింపుతో ఇది సాధ్యమని అన్నారు. కూలీల కొరత నేపథ్యంలో మేకనైజేషన్ ఆధారిత ఉద్యాన పంటల సాగుపై ముమ్మర పరిశోధనలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు జీవన ఎరువులు, జీవన పురుగుమందుల లభ్యత పెరగాలని, అప్పుడే సేంద్రీయ సాగుకు బీజం పడుతుందని తెలిపారు. ఉద్యాన పంటల్లో సూక్ష్మధాత పోషకాల వాడకంతో గణనీయమైన దిగుబడులు సాధ్యమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కృషి విజ్ఞాన కేంద్రాలు, రైతు ఉత్పత్తి సంస్థల ద్వారా కూరగాయపంటల్లో విత్తన ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పంటల సాగులో ఉత్పత్తి ఖర్చులు తగ్గించేందుకు వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు ఎప్పటికప్పుడు అందిస్తామని అన్నారు. అంటు కూరగాయ మొక్కలపై పరిశోధనలను, వాటి ఫలితాలు రైతులకు అందించనున్నట్లు డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ డి శికామణి, విత్తన ధ్రువీకరణ అథారిటీ డైరెక్టర్ ఏ. కిరణ్ కుమార్, బోర్డు మెంబర్లు పంకజ్ రెడ్డి, ఏపూర్ అనిల్, కట్టంగూరు ఎపిఓ సలహాదారు, ప్రముఖ రైతు నాయకులు నంద్యాల నరసింహారెడ్డి, లోకసాని పద్మా రెడ్డి, జైపాల్ రెడ్డి, పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ టి. సురేష్ కుమార్, రిజిస్టర్ భగవాన్, డీన్ డాక్టర్ చీనా, శాస్త్రవేత్తలు, రైతులు, పరిశోధకులు పాల్గొన్నారు.



## హిందూ ధర్మ సమ్మేళనం... ఇంటింటికి ఆహ్వానం

**రాజేంద్రనగర్,ఏప్రిల్24(ప్రభాత ఉదయం)**

హిందూ ధర్మ పరిరక్షణ,సమాజ ఐక్యత లక్ష్యంగా హిందూ ధర్మ సమ్మేళనం ఏప్రిల్ 2వ తేదీన సాయంత్రం 5.30గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం భవానీకాలనీ ప్రేమావతిపేట్ ఇంద్రారెడ్డి పార్క్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని హిందూ ధర్మ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు.హిందూ ధర్మ సమ్మేళనంలో భాగంగా శనివారం సమ్మేళనం నిర్వాహకులు భవానీకాలనీ ప్రేమావతిపేట్ పరిసర ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.ఈ సమ్మేళనానికి పీఠాధిపతులు,శ్రీమాత అన్నపూర్ణేశ్వరి,కాశీవిశ్వనాథపీఠం పూజ్య శ్రీశ్రీశ్రీ దుర్గానందపురి స్వామిజీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.అలాగే మహిళా వక్తగా అనంత లక్ష్మినందివాడ పాల్గొని ప్రసంగించనున్నారు.వారు హిందూ ధర్మం,సంస్కృతి,సమాజ ఐక్యతపై ప్రేరణాత్మక సందేశాలు అందించనున్నారు."గడప లోపలే కులం –గడప దాటితే హిందువులం" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. హిందూ సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం,సామాజిక సమన్వయం పెంపొందించడం ఈ సమ్మేళనం ముఖ్యఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.దేశానికి ఆత్మ హిందూ ధర్మం,హిందూ సంస్కృతి,హిందూ సమాజమనే భావనతో సమాజాన్ని చైతన్యవంతం చేసి, సమైక్యంగా నిలబెట్టడం ద్వారా భారతదేశాన్ని మళ్లీ విశ్వగురువుగా నిలపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో ఎదురవుతున్న వివిధ సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు,ప్రజలు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఇంటింటికి తిరిగి ఆహ్వానించడం వారిలో బస్తీ ప్రముఖ్ పుస్తకాల మురళి,అధ్యక్షులు ఈశ్వర్, సెక్రటరీ ఉమేష్ చవాన్,చంద్రశేఖర్,భవానీదాస్,ఆగంపల్లి నర్సింహా,సురేందర్ రెడ్డి,సుధీర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, టి.మహేష్,తదితరులు ఉన్నారు.




## బిఐఎంఎ ఆధ్వర్యంలో బొల్లారంలో స్టాటిక్ ఎలక్ట్రిసిటీ భద్రతపై వర్క్‌షాప్

**పటాన్ చెరు,ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం):**

రసాయన పరిశ్రమల్లో స్టాటిక్ ఎలక్ట్రిసిటీ వల్ల జరిగే ప్రమాదాలను అంచనా వేయడం, వాటిని నివారించే మార్గాలపై అవగాహన కల్పించేందుకు బొల్లారంలోని మైలాన్ లాబోరేటరీస్ లిమిటెడ్ ( ఆర్ & డీ సెంటర్)లో వర్క్‌షాప్ నిర్వహించారు. తెలంగాణ ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ వై. మోహన్ బాబు ఆదేశాల మేరకు జరిగిన ఈ వర్క్‌షాప్‌లో స్టాటిక్ ఎలక్ట్రిసిటీ వల్ల ఏర్పడే ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశ్రమల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృతంగా చర్చించారు. పరిశ్రమల భద్రతను మెరుగుపరిచేందుకు నూతన విధానాల వినియోగంపై చర్చించారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి. నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరాన్ని గురించి చెప్పారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.బొల్లారం ఇండస్ట్రియల్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ( బిఐఎంఎ ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్ ను అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రావు, కార్యదర్శి దుగ్గిరాల రాయుడు విజయవంతంగా నిర్వహించారు.పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు, భద్రతా అధికారులకు ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.



## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో దుర్భరంగా డ్రైనేజ్ సమస్య

### డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి..

### ఫిర్యాదు చేసిన మైలార్ దేవ్ పల్లి బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్24(ప్రభాత ఉదయం)**

మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో కొనసాగుతున్న పౌర సమస్యలను పరిష్కరించాలని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.అందులో భాగంగా శుక్రవారం అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యంగా డ్రైనేజ్ నీరు నిల్వ సమస్య,పైప్‌లైన్ నిర్వహణ వ్యవస్థ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గత 3 నెలలుగా దుర్గానగర్ ప్రాంతంలో డ్రైనేజ్ నీరు నిల్వ సమస్య కొనసాగుతోందన్నారు.పాలకుల నిర్లక్ష్యం,సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని సూరెడ్డి వినయ్ రెడ్డి ఆరోపిస్తున్నారు.ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు,వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.డ్రైనేజీ సమస్యను అటు అధికారులు,ఇటు ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ముఖ్యంగా దుర్గా కిడ్స్ స్కూల్ వెనుక భాగంలో నిల్వ నీరు ఉండటం వల్ల స్థానిక ప్రజలు,చిన్నపిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు.పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యాన్ని చూపిస్తోందన్నారు.ఇది చాలా దురదృష్టకరమన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి 4వ సారి ఎమ్మెల్యేగా గెలిచిన టి.ప్రకాశ్ గౌడ్ కూడా ఈ ప్రాథమిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని వెల్లడించారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్లో అభివృద్ధి కనిపించడం లేదన్నారు.సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డ్రైనేజ్ నీరు నిల్వ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు.పైప్‌లైన్ నిర్వహణను మెరుగుపరచాలన్నారు.ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతను కాపాడాలన్నారు.ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.కావున సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,జిల్లా ఐట్ ఇంచార్జ్ వెంకటరమణగుప్తా,వై.నర్సురెడ్డి,గూడూరి అంజి,కొండల్, జే.ప్రేమ్, గణేష్,వేణు,శ్రీనివాస్,బొమ్మరాజు నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈతో చర్చిస్తున్న అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్..

## అంజయ్య నగర్ స్మశాన వాటికకు మహర్దశ: నిధులు మంజూరు!

### టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎస్ఈకి ఆంజనేయులు సాగర్ విన్నపం

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 24, (ప్రభాత ఉదయం )**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ స్మశాన వాటిక పునరుద్ధరణకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలోని స్మశాన వాటిక అభివృద్ధి కోసం స్థానిక నాయకులు చేస్తున్న కృషితో అధికారులు ప్రత్యేక నిధులను మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ డివిజన్ సీనియర్ నాయకులు ఆంజనేయులు సాగర్ సంబంధిత (ఎస్ఈ) సూపరింటెండింగ్ ఇంజనీర్ సక్కుబాయిని కలిసి చర్చించారు. స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఆంజనేయులు సాగర్, పనుల్లో జాప్యం లేకుండా వెంటనే టెండర్లు పిలవాలని కోరారు. దీనిపై ఎస్ఈ సక్కుబాయి సానుకూలంగా స్పందిస్తూ ప్రక్రియను వేగవంతం చేసి త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**వీధి దీపాల సమస్యపై చర్చ**

ఇదే క్రమంలో డివిజన్ వ్యాప్తంగా ఉన్న వీధి దీపాల సమస్యపై కూడా ఆయన అధికారులతో చర్చించారు. గతంలో సమర్పించిన వినతి పత్రాలను ప్రస్తావిస్తూ కాలనీల్లో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే కొత్త దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎలక్ట్రికల్ డీఈ స్వప్న స్పందిస్తూ పెండింగ్‌లో ఉన్న వీధి దీపాల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆంజనేయులు సాగర్ కోరారు.



ట్రాఫిక్ దీపంలను ముల్లంగించిన వాహనదారులకు నిబంధనలు వివరిస్తున్న పోలీసులు

## సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

### నంబర్ ప్లేట్ నిబంధనలు ఉల్లంఘించిన 383 వాహనాలపై కేసులు

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 24, (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న అలాగే అస్తవ్యస్తమైన (డిఫెక్టివ్) నంబర్ ప్లేట్లు కలిగిన వాహనాలపై పోలీసులు కొరడా ఝులిపించారు. ఉన్నతాధికారుల ఆదేశాల తో సైబరాబాద్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ట్రాఫిక్ పోలీసులు పలు కీలక కూడళ్లలో తనిఖీలు చేపట్టారు. పటాన్‌చెరు, ఆర్సీ పురం, మియాపూర్, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, బాలానగర్, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, సూరారం, మేడ్చల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాలలో ప్రతేకంగా తనిఖీలు నిర్వహించారు. రహదారి భద్రతను మెరుగుపరచడం వాహన నిబంధనలను పటిష్టం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ తనిఖీల్లో భారీగా కేసులు నమోదయ్యాయి. నిబంధనలకు విరుద్ధం నడుపుతున్న 383 వాహనలపై కేసులు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. వీరికి రూ 80,600 జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ డిసిపి తెలిపారు. వాహనదారులు మోటార్ వాహన చట్టం ప్రకారం తమ వాహనాలకు స్పష్టమైన నిబంధనల ప్రకారం ఉన్న నంబర్ ప్లేట్లను మాత్రమే అమర్చుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇటువంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని చెప్పారు.

# కార్మికుల బలిదానమే ప్రజాపాలనా?

### రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీజేపీ ధ్వజం

**శేరిలింగంపల్లి :ఏప్రిల్ 24,(ప్రభాత ఉదయం)**

కార్మికులను బలితీసుకోవడమే రేవంత్ రెడ్డి మార్క్ 'ప్రజాపాలన' అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ మారబోయిన రవికుమార్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా నర్సంపేటలో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం చేసుకోవడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మియాపూర్ ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన మౌన ప్రదర్శన కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ పాల్గొని శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై విరుచుకుపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి కార్మికులను వంచించిందని ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తోందని మండిపడ్డారు.



మియాపూర్ ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా మౌన ప్రదర్శన పాల్గొన్న రవికుమార్ యాదవ్

ఎన్నికల ముందు సరూర్ నగర్ సభలో ఆర్టీసీ విలీనంపై రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మేనిఫెస్టోలో పెట్టి అధికారం లోకి వచ్చాక కార్మికుల సమస్యలను గాలికొదిలేయడం దారుణమని ధ్వజమెత్తారు. ఫ్రీ బస్ పథకం కార్మికుల కష్టం కాంగ్రెస్‌ను గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన 'మహాలక్ష్మి' (ఉచిత బస్సు) పథకాన్ని విజయవంతం చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గతంలో 55 రోజుల సమ్మె సమయం లోనూ బీజేపీ అండగా నిలిచిందని ఇప్పుడు కూడా కార్మికుల పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. శంకర్ గౌడ్ మరణం కలచివేసిందని రవి ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులెవరూ క్షణికావేశంలో ఆత్మ బలిదానాలకు పాల్పడవద్దు. శాంతియుతంగా పోరాటం చేద్దాం అన్నారు. బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీని విలీనం చేసి సమస్యలను పరిష్కరించాలి. మారబోయిన రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల లక్ష్మణ్, గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, శివ భాష, జితేందర్, శ్రీధర్ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ చారి, సీతారామరాజు, భరత్ కుమార్, రాము, మన్యం యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.